నార్యులు వైదవనిర్మితములని నిర్ధరించిన నాలుగుజాతులు చాలక నాలుగులక్షల జాతులఁగల్పించు కాలముగాదిది. సిద్ధాంతపడిన నాలుగుజాతులనుండి యనులోమ విలోమ సంగమములను బట్టి స్మృతుల కాలముననే యనేకములగు జాతులేర్పడినవి. ఆక్రమ మెట్టులయినదియు నీ క్రింద వివరించినాను. దానిని మీరు చక్కఁగఁ బరిశీలించి యోజించినచోఁ బ్రతియొక మనుజుఁడు నెక్కొకజాతివాఁడుగ నేర్పడును. అట్లైనచో జాతివైషమ్యము హెచ్చి వైకమత్యము చెడును. మనమది యిచ్ఛయింపఁగూడదు.

## జా తి వి భ జ న.

నాలుగు జాతులనుండి, యనులోమ విలోమక్రమమునఁ బెరిఁగిన జాతులపట్టిక.

బ్రాహ్మణులు క్షత్రియులు వైశ్యులు శూద్రులుగాక ఋగ్వేదకాలముననే జనులనేకవృత్తు లనుసరించి వారువారుచేయు వృత్తులనుండి, జాతినామము లంది యుండిరి; కమసల, కమ్మర కుమ్మర రథకార మొదలైనట్టి వృత్తులు పూర్వముననే యుండెను. ఆ వృత్తులు జాతులేమయిన పక్షమునకు నా జాతులవిషయము ఋగ్వేదమందేమియుఁ బలుకఁబడలేదు. అయిన నార్యులు పంజాబునుండి గంగా యమునా తీరములుచేరి రాజ్యములు స్థాపించినపిదప యాజ్ఞవల్క్యఋషి వైవృత్తులొనరించు వారికి నీ క్రిందివిధముగ జాతులేర్పఱచెను. అది యెట్టులనః—

| | తండ్రికులము. | తల్లికులము. | సంతతికులము. |
|---|---|---|---|
| అనులోమ | బ్రాహ్మణ | క్షత్రియ | మూర్ధాభిషిక్త |
| | డిటో. | వైశ్య | అంబష్ఠ |
| | డిటో. | శూద్ర | నిషాద |
| | క్షత్రియ | వైశ్య | మాహిష్య |
| | డిటో. | శూద్ర | ఉగ్ర |
| | వైశ్య | శూద్ర | కారణ |
| ప్రతిలోమ | క్షత్రియ | బ్రాహ్మణ | సూత |
| | వైశ్య | బ్రాహ్మణ | వైదేహక |
| | శూద్ర | బ్రాహ్మణ | చాండాల |
| | వైశ్య | క్షత్రియ | మాగధ |
| | శూద్ర | క్షత్రియ | క్షత్రి |
| | శూద్ర | వైశ్య | ఆయోగవ |

జన్యజ్ఞాన మంతగఁ బట్టుపడలేదు. రాజస గుణసాంబంధిక విషయానుభవమును రాగద్వేషాదిగుణములు సాహసధైర్య పరాక్రమములు బలమాయెను. కావునఁ గ్వచిత్తుగ నాత్మవిచారమును జేయువా రందుఁగలిగిరి. సన్న్యాసాశ్రమము జేరు నంతటి చిత్తశుద్ధిమూలకమగు జ్ఞానము వారికిలేనందున నట్టి సన్న్యాసాశ్రమము లేదయ్యెను. వానప్రస్థాశ్రమమునకే నిలిచిపోయెను. క్షత్రియులకు సన్న్యాసాశ్రమము లేనందుననే జనకాదులు వేదాంతజ్ఞానమును సంపూర్ణముగ నార్జించి జ్ఞానబోధకులైరి. క్షత్రియులకు సన్న్యాసము లేదనుటకు మఱియొక కారణమున్నది. రాజ్యక్షోభ గలిగినపుడు వారు శస్త్రపాణులయి దేశబాధ నివర్తింపఁ జేయుట వారికి విధ్యుక్తధర్మకర్మము. సన్న్యాసులైనచో వారికి యుద్ధాదికర్మములనర్హములు. తామస రాజసగుణ ప్రాధాన్యులు వైశ్యులు వారికి నాత్మవిచారము, గుణమునుబట్టి సహజముగఁ గలుగదు కావున నిష్కామకర్మము వారొనరింపఁ జాలరని వారికి బ్రహ్మచర్య గృహస్థాశ్రమములే చాలనిరి. ఈ యాశ్రమధర్మములు కేవల శ్రమసాధ్యములగుటఁబట్టి వారా రెండాశ్రములతోనే తృప్తిపడిరి. మఱియొక కారణమేమన వీరు కృషివాణిజ్యకర్మము లాచరించి లోకులను బోషించువారు వీరులేకయున్న లోకులకు జీవయాత్రజరుగదు. ఈ కారణమును బట్టియు వారికి వానప్రస్థ సన్న్యాసాశ్రములు లేవనిరి. శూద్రులు కేవల తామస గుణప్రాధాన్యులు కావున వారికి శాస్త్ర జన్యజ్ఞానమార్జించు బ్రహ్మచర్యములేదని గృహస్థాశ్రమమొకటియే వారికి విధించిరి. ఈరీతి లోకోపకారమునకు గుణధర్మ తారతమ్యములనుబట్టి యాశ్రమధర్మములేర్పఱచిరి. వారివారి స్వకర్మములు స్వార్థపరిత్యాగులయి లోకోపకార మొనర్చిరేని వారికి మోక్షము గలుగుననిరి. పూర్వజన్మ సుకృతవశమున నెట్టివారికైనను బ్రహ్మజ్ఞానము కుదిరెనేని నట్టివారికి బ్రాహ్మణత్వము వచ్చుననిరి. పరమాత్మవిచారమునఁ గలిగినచిక్కులు బ్రాహ్మణులు తమయందుంచుకొనిరి గాని యితరులపైఁ ద్రోయరైరి. ఆ చిక్కులు తమకును గావలయునని యితరు లిచ్ఛయింతురేని యట్టి వారగత్యముగ నా చిక్కులలో దగులికొనవచ్చు ననుటకు సాధనములున్నవి. అవి వ్యర్థప్రయాసమగునని నే నెన్నినాను.